# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం - 18 - ఏప్రిల్ - 2026 : పేజీలు 8


## పొగాకు వారి వివాహ మహోత్సవానికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ముఖ్యమంత్రి



నూతన దంపతులు అన్యోన్యంగా సుఖసంతోషాలతో దాంపత్య జీవితం కొనసాగించాలని ఆకాంక్షించిన వైయస్ జగన్

మిగతా 2లో

### విద్యుత్ రంగంలో మౌలిక వసతుల కల్పనకు

# కూటమి ప్రభుత్వం కృషి



పీఎం సూర్యఘర్ ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వినియోగ దారులకు విద్యుత్ భారం తగ్గి, నిరంతరాయంగా విద్యుత్ అందుతుందని రాష్ట్ర ఇంధన వనరుల శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలం నేమకల్లులో శుక్రవారం 'ప్రధాన మంత్రి సూర్యఘర్ - ముఫ్త్ బిజిలీ యోజన' పథకాన్ని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రగతి పండుగ' కార్యక్రమంలో పాల్గొని రూ.30 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు.



- రాయదుర్గంలో పీఎం సూర్యఘర్‌ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి
- రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఉచిత సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు
- వచ్చే సీజన్‌లో పూర్తి స్థాయిలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**అనంతపురం ఏప్రిల్ 17 మనం బ్యూరో :**
ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ పేద వర్గాలకు లబ్ధి చేకూర్చాలన్న సంకల్పంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం సూర్యఘర్ కార్యక్రమాన్ని రూపొందించాయన్నారు. రాయదుర్గం నియోజక వర్గంలో 'పీఎం సూర్యఘర్' పథకం ద్వారా రూ.27 కోట్ల వ్యయంతో 2400 ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచిత సోలార్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు

మిగతా 2లో





# శైలు అదే స్టైలూ!

- పదవి తృణప్రాయంగా సామాన్యుడి జీవితం
- సింగనమలలోను ఘనంగా ప్రజా ఆకర్షణ
- ప్రజా సమస్యలపై నిత్య పోరాటాలు
- కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై పదునైన మాటల అస్త్రాలు
- సామాన్యుడిలా ' జనంలో మాజీ మంత్రి



అనంత నగర వీధుల్లో... సామాన్య వ్యక్తిగా మిత్రునితో మార్నింగ్ వాకింగ్ లో మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్

**బుక్కరాయసముద్రం ఏప్రిల్ 17, మనంన్యూస్‌ప్రతినిధి:**
పదవి ధనం బలం బలగం నేటి సమాజంలో కాస్త ఉన్న విర్రవీగే నేతలను ఎందరినో చూసాము. అలాంటిది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడే మంత్రిగా తనదైన పాలన చేసిన ఆ మాజీ మంత్రి శైలు స్టైలు మారలేదట. గతంలో ఏ విధంగా అయితే పదవిలో ఉన్నప్పుడు సామాన్యుడిలా ఉన్నాడో నేడు కూడా అదే విధంగా తన నడవడిక ఉందని ఎందరో కితాబిచ్చే స్థాయికి ఆయన ఎదిగిపోయాడు. సాధారణంగా మాజీ మంత్రులు ఎంత లేదన్న ఒక రకమైన భారీ భద్రత, అనుచరగణం, హడావుడి కనిపిస్తుంది. కానీ, అందుకు భిన్నంగా శైలజనాథ్ అనంతపురం వీధుల్లో ఒక సామాన్య వ్యక్తిలా ఉదయం నడక సాగించారు. ఈ దృశ్యాలను చూసిన ఎందరో

మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్ల ముసుగులో భారతీయ మహిళలను తప్పుదోవ పట్టించేందుకు బీజేపీ ప్రయత్నం



- దాని మిత్రపక్షాలు ప్రయత్నిస్తున్న కుతంత్రాలు నేడు బట్టబయలు
- రాహుల్ గాంధీ భారత కూటమి పార్టీలకు అభినందనలు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి

మిగతా 2లో

**మడకశిర,ఏప్రిల్ 17,మనంన్యూస్:**
మహిళారిజర్వేషన్ల ముసుగులో భారతీయ మహిళలను తప్పుదోవ పట్టించేందుకు బిజెపి దాని మిత్ర పక్షాలు ప్రయత్నిస్తున్న అసలైన విషయం నేడు బట్టబయలు

## ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓంబిర్లాతో భేటీ అయిన పయ్యావుల కేశవ్, పరిటాల సునీత

- రెండవ రోజు ఢిల్లీలో పలువురు ఎంపీల ఇళ్లకు వెళ్లిన ఆంధ్రప్రదేశ్ మహిళా ప్రజా ప్రతినిధులు
- ఆత్మీయ పలకరింపులు..మహిళా బిల్లుపై చర్చలతో సాగిన భేటీలు





**అనంతపురం. ఏప్రిల్ 17 మనంన్యూస్ ప్రతినిధి :**
పార్లమెంట్ లో భారత ఉప రాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్, స్పీకర్ ఓంబిర్లా ను శుక్రవారం రాష్ట్ర మహిళా ప్రజా ప్రతినిధులు కలిశారు. పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు మహిళా ప్రజాప్రతి నిధులతో కలసి ఢిల్లీలో పలువురు ప్రముఖులతో భేటీ అయ్యారు. పార్లమెంట్ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించడంతో పాటు పలు వురు ప్రముఖులతోభేటి అయ్యారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా.. రాజ్య సభ సభ్యులు సానా సతీష్ నివా సానికి వెళ్లారు. ఏపీకి సంబంధించిన పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి అల్పహార విందులో పాల్గొన్నారు. అలాగే ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో కూడా పరిటాల సునీత భేటీ అయ్యారు. నేతలంతా పలు అంశాల గురించి చర్చించుకున్నారు. ఆ తర్వాత పార్లమెంట్‌లో లోకసభ స్పీకర్ ఓం బిర్లాను కూడా మహిళా ప్రజాప్రతి నిధుల బృందం కలిశారు . కేంద్ర మంత్రి కింజరాపు రామ మోహన్ నాయుడు, ఎంపీలు దగ్గుపాటి పురందరేశ్వరి, లావు కృష్ణదేవరాయలు, సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు,మాగుంట శ్రీనివాస్ రెడ్డి తదితరఎంపీలతో స్పీకర్‌తో భేటీ అయ్యారు. మహిళా బిల్లుతో

మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్ల ముసుగులో భారతీయ మహిళలను తప్పుదోవ పట్టించేందుకు బీజేపీ ప్రయత్నం

అయ్యిందని కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరా రెడ్డి తెలిపారు. ఎక్స్ సోషల్ మీడియా వేదికగా శుక్రవారం అయన స్పందించారు. అయితే, వారి ప్రధాన దృష్టి మాత్రం నియోజకవర్గాల పునర్విభజనపైనే ఉందన్నారు. ఇది సాధికారతకు సంబంధించిన విషయం కాదన్నారు. భవిష్యత్ ఎన్నికల ముందు రాజకీయ లబ్ధి పొందడానికి పన్నిన ఒక పథకం ప్రకారం వేసిన ఎత్తుగడనన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి, మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించడానికి, ప్రజాస్వామ్య నిజమైన స్ఫూర్తిని నిలబెట్టడానికి దృఢంగా నిలబడిన పార్లమెంట్ ప్రతిపక్ష అధ్యక్షుడు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి, భారత కూటమి పార్టీలకు ఈ సందర్భంగా మాజీ మంత్రి రఘువీరా రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

## ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓంబిర్లాతో భేటి అయిన పయ్యావుల కేశవ్, పరిటాల సునీత

పాటు పలు అంశాల గురించి చర్చించారు. అనంతరం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ను కూడా ఈ బృందం కలిశారు. పలువురు నాయకులతోకలిసి ఈ భేటి సాగింది. ఉపరాష్ట్రపతి ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తూ.. ఎమ్మెల్యేలు, ఎంపీలతో ముచ్చటించారు. మహిళా బిల్లు అమలైతే.. దేశంలో ఇది ఒక శుభపరిణామంగా నిలిచిపోతుందని ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.



## పొగాకు వారి వివాహ మహోత్సవానికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ముఖ్యమంత్రి

**అనంతపురం ఫిబ్రవరి 17 మనంన్యూస్ :** వాల్మీకి కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు, వైఎస్ఆర్సీపీ వాల్మీకి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర కుమార్తె. ఉమా దివ్య శ్రీ , నరేంద్ర కుమార్ వివాహం ఫిబ్రవరి 19న, బంధు మిత్రులు నడుమ అట్టహాసంగా జరగింది.. ఈ వివాహానికి మాజీ ముఖ్య మంత్రి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమయ భావం వలన హాజరు కాలేక పోయారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుండి, వైయస్ జగన్ మోహన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ. లేక ద్వారా శుభాకాంక్షలు తెలిపారు, నూతన దంపతులు సుఖ సంతోషాలతో, అన్యోన్యంగా వారి దాంపత్య జీవితం సాగాలని ఆకాంక్షించారు. ప్రతి అడుగులోనూ పరస్పర అవగాహన, ప్రేమ, నమ్మకంతో నూతన దంపతులు అడుగులు వేయాలని, సదా ఆదర్శ దంపతులుగా నిలవాలని ఆకాంక్షించారు. వివాహానికి రాలేకపోయినా, తమ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని. లేఖలో పేర్కొన్నారు, శుభాకాంక్షలు తెలిపే లేఖను శుక్రవారం జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్ చేతుల మీదగా. పార్టీ కార్యాలయం లో, వాల్మీకి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్రకు అందచేశారు.




YSR Congress Party


YS Jagan Mohan Reddy
President of YSR Congress Party
best wishes

## విద్యుత్ రంగంలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి



ఈ పథకం ద్వారా అయ్యే రూ.1.25 లక్షల ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తూ పూర్తి ఉచితంగా అందిస్తున్నాయని పేర్కొన్నారు. అంతేకాక ఈ పథకం ద్వారా ఓసీ వినియోగదారులకు రూ.78,000, బీసీలకు రూ.98,000 రాయితీ అందిస్తున్నామన్నారు. విద్యుత్ రంగంలో సమగ్ర అభివృద్ధి కోసం తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచేందుకు, రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఉచిత సూర్యఘర్ కనెక్షన్లను మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రజలు స్వయం సమృద్ధిగా ఉత్పత్తి చేసి విద్యుత్ వినియోగించుకునేలా ఇది ఒక కీలక ముందడుగుయని స్పష్టం చేశారు. ఈ వేసవి నాటికి ఈ 6 లక్షల సూర్యఘర్ కనెక్షన్లను పూర్తిగా అందుబాటులోకి తీసుకురావడం తమ లక్ష్యంగా అధికార యంత్రాంగం పని చేస్తోందని మంత్రి చెప్పారు. అలాగే విద్యుత్ లో వోల్టేజ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు రాయదుర్గంలో 3 కొత్త సబ్ స్టేషన్లను మంజూరు చేశామన్నారు. ఇవి పూర్తయిన తర్వాత అక్కడి ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. ఆర్డీఎస్ఎస్ పథకం కింద నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, పాత విద్యుత్ స్తంభాల మార్పిడి వంటి పనులు విస్తృతంగా చేపడుతున్నట్లు వివరించారు. తద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలపడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతుల కోసం వచ్చే సీజన్ నాటికి వ్యవసాయ విద్యుత్ సర్వీసులను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకు రావడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందేలా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.. ఆయన ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో ఉండటం రాష్ట్ర ప్రజలందరికీ అత్యంత ముఖ్యమన్నారు. సీఎం మరో 15 ఏళ్ల పాటు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నిర్వహిస్తున్న హోమాలు, పూజలు, ప్రగతి పండుగ కార్యక్రమాలు నిజంగా ఆదర్శప్రాయమని కొనియాడారు. రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమాలు ఎవరూ నిర్వహించలేదన్నారు. ఇలాంటి గొప్ప ఆలోచన రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాలు ఆ మహా నాయకుడిపై ప్రజలకు ఉన్న అపారమైన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. రాయదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి కొనియాడారు. గత సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో గెలుపొందారని గుర్తుచేసి, రాబోయే ఎన్నికల్లో మరింత రెట్టింపు మెజారిటీ సాధించాలని ఆకాంక్షించారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన సంకల్పమని అన్నారు. ఆయన సహకారంతో గత 22 నెలల్లో రాయదుర్గం అభివృద్ధికి సుమారు రూ.800 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో మరే నియోజకవర్గానికి ఇవ్వనన్ని నిధులు తన రాయదుర్గానికి కేటాయించినందుకు కృతజ్ఞతగా 10 రోజుల పాటు చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.400 కోట్లు, రాయదుర్గం పట్టణ మంచినీటి అవసరాల కోసం రూ.78 కోట్లు కేటాయించారని వివరించారు. ముఖ్యమంత్రి క్షేమం కోరుతూ జంబుకేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక హోమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందనే విశ్వాశాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కూడా పాల్గొన్నారు. అపూర్వ స్వాగతం....నేమకల్లు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తదితరులకు ప్రజలు బ్రహ్మరథం పెట్టారు. గ్రామంలోకి ప్రవేశించగానే భారీ ఎత్తున బాణసంచ కాల్చుతూ, పూలాభిషేకంతో స్వాగతం పలికారు. మరోవైపు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులకు ఆలయ పండితులు, నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దీవెనలు తీర్థప్రసాదాలు అందజేశారు.





## శైలు అదే స్టైలూ!

ప్రజలు వావ్ అంటూ ఆయనను పొగడక తప్పడం లేదట. నిరాడంబరత: ఎటువంటి హంగూ ఆర్భాటాలు లేకుండా, చొక్కా మరియు ట్రాక్ ప్యాంట్‌తో సాధారణ వాకర్‌లా ఆయన కనిపించడం అందరినీ ఆకర్షించింది. ప్రజలతో... నడక సాగిస్తూనే దారిలో కనిపించిన పౌరులను పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వీధి చివర టీ కొట్టు వద్ద ఆగి, సామాన్యులతో కలిసి టీ తాగుతూ స్థానికులతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఆయనకు ప్రజల మీద ఉన్న ప్రేమను, అభిమానాన్ని చాటుకున్నారు. ఇదే కాదు గతంలో ఏ విధంగా అయితే ప్రెస్ క్లబ్ కు వచ్చి పాత్రికేయులతో మాటామంతి కలిపేవారు. అయితే ప్రస్తుతం అక్కడున్న కొందరు సీనియర్లు భౌతికంగా లేని కారణంగా వారితో ఉన్న పరిచయాలను పాత జ్ఞాపకాలను తన మిత్రులతో గుర్తు చేసుకుంటూ వెళ్లడం విశేషం. ఒకప్పుడు రాజకీయాలలో చక్రం తిప్పిన మంత్రి ఇలా తమ మధ్యలో సాధారణంగా తిరుగుతుండటం చూసి స్థానికులు ఆశ్చర్యంతో పాటు సంతోషం వ్యక్తం చేశారు. ఎందుకు ఇది ప్రత్యేక వార్త?...రాజకీయాల్లో పదవి ఉన్నప్పుడు ఉండే హడావుడి, పదవి లేనప్పుడు కనిపించదు. కానీ, శైలజనాథ్ మొదటి నుండి "ప్రజల మనిషి".... అనే ముద్ర వేసుకుంటున్నారట. అనంతపురం నగరంతో ఆయనకున్న అనుబంధాన్ని, ఇక్కడి ప్రజలపై ఆయనకున్న మమకారాన్ని ఈ 'మార్నింగ్ వాక్' ప్రతిబింబిస్తోంది అని ప్రజలు చర్చించుకోవడం విశేషం.

## ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయొద్దు

### – తాడిపత్రి బస్టాండ్ సమీపంలో మరుగుదొడ్డి నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్‌కు సీపీఐ నగర సమితి వినతి



**తాడిపత్రి ఏప్రిల్ 17 మనం న్యూస్ :** తాడిపత్రి బస్టాండ్ సమీపంలో ఇప్పటికే ఒక కిలోమీటరు పరిధిలో రెండు మరుగుదొడ్లు ఉన్నప్పటికీ, అదే ప్రాంతంలో మరో మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రయత్నించడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే చర్యగా సీపీఐ నగర నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు, సహాయ కార్యదర్శి బి. రమణలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్, పూల మార్కెట్ ఉండటంతో ముఖ్యంగా పండుగ రోజుల్లో భారీగా జనసంచారం, వాహన రద్దీ నెలకొంటుందని తెలిపారు. ఇప్పటికే రహదారిపై తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రధాన రోడ్డుపై మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టడం వల్ల ట్రాఫిక్ మరింత కష్టతరమవుతుందని పేర్కొన్నారు. ప్రమాదం సంభవించినపుడు అంబులెన్స్ వంటి అత్యవసర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి ఇప్పటికే సౌకర్యాలు ఉన్న ప్రాంతంలో కాకుండా, మరుగుదొడ్లు లేని ప్రాంతాల్లో నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రజాధనం వృథా కాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అక్కడ చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలోసీపీఐజిల్లాసమితి సభ్యులు అల్లిపీరా, నాయకులు అచరి యశోదమ్మ, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడుఆనంద్‌బాబు, ఆచారి,తేజ, రవి, పెద్దన్న, పూలచాంద్బాషా,రవి, వెంకట్ రాముడు, మద్దిలేటి, బాబు, మల్లీ, నల్లప్ప, సూరి, గంగన్న, చిన్న నాగమ్మ, సీనా, అలివేలమ్మ గణేష్ లతో పాటు వీధి విక్రయ దారులు, చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోండి

### - పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో సీడీపీఓ నాగమల్లేశ్వరి



**అగళి,ఏప్రిల్ 17,మనంన్యూస్:** అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలనుఅర్హులందరు సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాల్సిందిగా ఐసిడిఎస్ మడకశిర ప్రాజెక్టు సీడీపీఓ నాగమల్లేశ్వరి తెలిపారు.అగళి మండలంలోని దేవరహళ్లి,ఇరిగేపల్లి పంచాయతీలలో శుక్రవారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ, స్థానిక ఎంపీపీ రేణుక కామరాజు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ పోషణ్ పక్వాడ్ కార్యక్రమం ద్వారా ఆహార పదార్థాలు ముఖ్యంగా పోషణ పట్ల ప్రజల్లో అవగాహన పెంచుతు ఆరోగ్య పరంగా తీసు కోవాల్సిన జాగ్రత్తలు,పోషణ విలువలు పట్ల ఆమె పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అంగన్వాడీ ఆధ్వర్యంలో పిల్లలు,గర్భిణీస్త్రీలు, బాలింతలు లకు అందిస్తున్న పౌష్టిక ఆహారాలు ఎంతో ఆరోగ్యవంతంగా దోహద పడుతాయని సీడీపీఓ స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ లీలావతి,అంగన్వాడీ కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు,నాయకులు పాఠశాలల ఎచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,అంగన్వాడీపిల్లల పాల్గొన్నారు.



## అనంతపురం గ్లోబల్ క్యాంపస్‌లో ఫిజిక్స్ వాల్లా ఆఫ్ లైన్ క్లాసులు ప్రారంభం



**అనంతపురం, ఏప్రిల్ 17 మనంన్యూస్**: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు గ్లోబల్ సిబిఎస్ఈ స్కూల్, ఫిజిక్స్ వాల్లా మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ప్రెస్ మీట్‌లో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. టీమ్ ఆధ్వర్యంలో ఆఫ్ లైన్ క్లాసులు ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. అనుభవం కలిగిన నిపుణులైన ఫ్యాకల్టీ ద్వారా విద్యార్థులకు అత్యున్నత స్థాయి బోధన అందించడం జరుగుతుందన్నారు. పాఠశాల స్థాయి విద్యార్థులకు సిబిఎస్ఈ సిలబస్‌తో పాటు ఫౌండేషన్ కోర్సులు అందించ బడతాయన్నారు. అంతేకాకుండా ఇంటర్మీడియట్, జెఈఈ, ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్, లాంగ్ టర్మ్ బ్యాచులు కూడా నిర్వ హించబడతాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అనంతపురం విద్యార్థులకు కోటా స్థాయి కోచింగ్ ఇప్పుడు తమ నగరంలోనే అందు బాటులోకి రావడం ఒక గొప్ప అవకాశం అని నిర్వాహకులు తెలిపారు.

## వాల్మీకి మహర్షి మండపానికి ఆర్థిక చేయూత

**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 17 మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలోని యర్రగుంట సర్కిల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వాల్మీకి మహర్షి మండపానికి తెలుగుదేశం నాయకుడు, దాత టైలర్ గోపాల్ తనవంతుగా రూ.51.116 నగదును వాల్మీకి సోదరులకు అందజేశారు. రామాయణం రచించిన రూపకర్త వాల్మీకి, గొప్ప పేరు ప్రఖ్యాతలు గడి శీచారని పేర్కొన్నారు. అలాంటి మహానీయుడు విగ్రహానికి చేయూతనందించడం ఎంతో ఆనందంగా ఉందని ధాత టైలర్ గోపాల్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# ఎన్ఆర్ఈజీఎస్‌తో ఉపాధి, అభివృద్ధి రెండింటికీ ఊతం

### - నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగం పెంచాలి : మంత్రి సవిత



**పెనుకొండ ఏప్రిల్ 17 మనం న్యూస్ :** ఎన్ఆర్ఈజీఎస్‌తో ఉపాధి, అభివృద్ధి రెండింటికీ ఊతం కలుగుతోందని,నియోజకవర్గంలో గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టం చేశారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో ఎన్ఆర్ ఈజీఎస్ అధికారులతో మరియు సిబ్బందితో నిర్వ హించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలో ఇప్పటికే 61 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 73 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 220 గోకులం షెడ్లు, 139 నీటి తొట్టెలు పూర్తి చేసినట్లు తెలిపారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు పూర్తిచేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి ,అభివృద్ధి కల్పించడం జరుగుతోందని మంత్రి వివరించారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు 100 రోజుల ఉపాధి కల్పించడం ద్వారా వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతోందన్నారు. నియోజక వర్గంలో పనుల అమలులో పారదర్శకత, నాణ్యతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. లేబర్ శాతం పెంచేందుకు అధికారులతో సమన్వయం చేసుకుని మరిన్ని పనులు చేపట్టాలని సూచించారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు చెరువుల పునరుద్ధరణ, పంట కాలువల శుభ్రత, భూసారాన్ని పెంచే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. నీటి సంరక్షణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని





సూచించారు.గత ప్రభుత్వంపై , అప్పట్లో రాష్ట్రం , నియోజకవర్గంలో పెద్దగా అభివృద్ధి జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమా వేశంలో ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొనిప్రస్తుతపనులపురోగతిని మంత్రి సమక్షంలో వివరించారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ పీడీ విజయేంద్ర ప్రసాద్, ఎంపీడీవోలు ,ఏపీవోలు ఫీల్డ్ అసిస్టెంట్లు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే పాఠశాల ఏర్పాటు చేస్తున్నాం..



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 17 మనంన్యూస్ :** రఘు మేడ్జ్ పాఠశాలకు అధికారికంగా అను మతులు ఉన్నాయని.... పాఠశాలపై అసత్య ప్రచారాలు చేస్తే వారి పై లీగల్ గా చర్యలు తీసుకుంటామని, ఆ పాఠశాల కరస్పాండెంట్ రఘు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఆ పాఠశాలలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాలకు విద్యాశాఖ పరంగా అన్ని అనుమతులు తీసుకున్న అనంతరమే ఏర్పాటుచేయడంజరిగిందన్నారు.తల్లిదండ్రులను మభ్య చేయడానికి అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ఆ వదంతుల నమ్మద్దని ఆయన వివరించారు. ఎలాంటి సందేహాలున్న స్వయంగా పాఠశాల వద్దకు వచ్చి తెలుసు కోవచ్చు నని.. అనుమతి పత్రాలు కూడా పాఠశాలల్లో ఉంచడం జరిగిందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ధర్మవరం పరిసర ప్రాంతాల్లో ఈ పాఠశాల ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు.

## కురుగానిపల్లిలో పోషణ్ పక్వాడ

**నార్పల ఏప్రిల్ 17 మనంన్యూస్ :** మండలం పరిధిలోని కురగానపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు నిర్వహించారు. చిన్నారులకు పోషకాహారం ఇవ్వడం వల్ల శారీరక మానసిక ఎదుగుదల ఉంటుందని, చిన్నారులకు జంక్ ఫుడ్ ఇవ్వడం, సెల్ఫోన్ ఇవ్వడం ప్రమాదకరమని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సునాలని, అంగన్వాడీ కార్యకర్తలు నాగేశ్వరమ్మ, రాధమ్మ, నాగలక్ష్మి, హెల్పర్ ఈశ్వరమ్మ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



# హిమోఫిలియా బాధితులతో ప్రేమగా మెలగండి

### అనంతపురం ప్రభుత్వ సర్వజన అస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి పిలుపు

**అనంతపురం. ఏప్రిల్ 17 మనం న్యూస్ ప్రతినిధి :** హిమోఫిలియా బాధితులతో ప్రతి ఒక్కరూ ప్రేమతో మెలిగి, వారిలో ఆత్మస్థైర్యం నింపాలని అనంత పురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి పిలుపు నిచ్చారు. ప్రపంచ హిమోఫిలియా డే పురస్కరించుకొని అనంతపురం లోని పెద్దాస్పత్రిలో శుక్రవారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె హిమోఫిలియా గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి డాక్టర్ మల్లీశ్వరితో పాటు ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలతలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లీశ్వరి మాట్లాడుతూ.. హిమోఫిలియా వ్యాధితో పాటు రక్తస్రావ లోపాల గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే సదస్సు ముఖ్య ఉద్దేశమన్నారు. మనిషికి గాయమైనప్పుడు రక్తం కారుతుందని, కాసేపటి తరువాత రక్తం గడ్డకట్టడంసహజమన్నారు. అయితే ఫిమోఫిలియా బాధితులకు మాత్రం రక్తం గడ్డకట్టకుండా ధారంగా రక్తం కారడాన్ని గమనించవచ్చున్నారు. దీన్ని ప్రధానంగా రెండు రకాలుగా విభజించ వచ్చని ఆమె తెలిపారు. ఫిమోఫిలియా ఎ-రకంలో ఫ్యాక్టర్ 8 లోపం, బీ-రకంలో ఫ్యాక్టర్ 9 లోపం కనబడుతుందని ఆమెవివరించారు. 90 శాతం మందిలో ఏ-రకమే కనబడుతుందని, మరో 9 శాతం మందిలో ఒక రకం, మిగిలిన ఒక శాతం మందిలో ఫ్యాక్టర్ 11.5లోపం వంటి ఇతరత్ర రకాల హిమోఫిలియా కనబడుతుందని వెల్లడైందని పేర్కొన్నారు.

హిమోఫిలియా వంశపారం పర్యంగా వస్తుంది...ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలత

హిమోఫిలియా అనే వ్యాధి 70 శాతం మందికి వంశపారంపర్యంగా వస్తుందని ఆర్.ఎం.ఓ. గుజ్జల హేమలత పేర్కొన్నారు. మిగిలిన 30 శాతం మందికి జన్యు మార్పిడి కారణంగా వస్తుందన్నారు. ఈ వ్యాధితో జన్మిస్తున్న వారి సంఖ్య ఏటేటా పెరుగుతున్నట్లు అనేక సర్వేల నివేదికలు వెల్లడిస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువ శాతం మగ పిల్లల్లో మాత్రమే కనిపించే ఈ వ్యాధి ప్రతి 10 వేల మందిలో ఒకరికి కచ్చితంగా ఉంటుందని స్పష్టం చేశారు.ఉమ్మడి అనంతపురం జిల్లా విషయానికొస్తే 300 మంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్లు ఆమె తెలిపారు. తల్లుల నుంచి ఈ వ్యాధి సంక్రమిస్తుం డడంతో అనేక ప్రాంతాల్లో, కుటుంబాల్లో తల్లులను నిందిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. పుట్టబోయే బిడ్డ అందంగా, ఆరోగ్యంగా ఉండాలని కాబోయే ప్రతి తల్లి కోరుకుంటుందని పేర్కొన్నారు. అయితే ఈ వాస్తవాన్ని మరచి తల్లులను నిందించి వారి మనస్సును గాయపరచడం మంచిది కాదని ఆమె హితవు పలికారు. అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో హీమోఫిలియా బాధితుల కోసం ఒక ప్రత్యేక వార్డు కూడా ఏర్పాటు చేశామని ఆమె



తెలిపారు. తరచూ రక్తస్రావం వల్ల కాళ్లు, చేతులు వంకరపోయే ప్రమాదం ఉన్నందున ఇటువంటి వారి కోసం ప్రత్యేకంగా రీహాబిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేస్తే చాలా ప్రయోజనకరంగా ఉంటుం దని అనేక మంది తన దృష్టికి తెచ్చారని హేమలత తెలిపారు. ఫిజియోథెరపిస్టులు, వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులకు తమిళనాడులోని వేలూరు సీఎంసీ ఆస్పత్రిలో హిమోఫిలియోపై శిక్షణ ఇస్తారని, మన ప్రాంత వైద్యులు, నర్సులు శిక్షణకు వెళ్లొస్తే వెనుకబడిన మన ప్రాంత బాధితులకు మెరుగైన వైద్యం అందించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పలువురు ఫిమోఫిలియో బాధితులు తమ అనుభవాలను వివరించారు. చివరగా మహాలక్ష్మి,తిమ్మరాజు,నాగరాజు, ప్రకాశ్, దుర్గేశ్వరి అనే బాధితులను సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ దీన్ కుమార్, ఐఏపీ జనరల్ సెక్రటరీ డాక్టర్ శంకర్ నారాయణ, సీఎంఓ డాక్టర్ మాధురి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ మమత, డాక్టర్ బాబ్జాన్, గ్రేడ్-1, 2 నర్సింగ్ సూపరింటెండెంట్లు నిర్మల, లలితాబాయి, డీఈఐసీ నుంచి రజిత, సుందర్రావు, చంద్రకళ, ఫిమోఫిలియా విభాగపు సోషల్ వర్కర్ హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపిలు ఉప రాష్ట్రపతి స్పీకర్‌తో ప్రజా ప్రతినిధులు



– 2వ రోజు ఢిల్లీలో ఎంపీల ఇళ్లకు వెళ్లిన ప్రజా ప్రతినిధులు

**రాప్తాడు,ఏప్రిల్ 17,మనంన్యూస్:** పార్లమెంట్ లో భారత ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, స్పీకర్ ఓంబిర్లా ను రాష్ట్ర మహిళా ప్రజా ప్రతినిధులు కలిశారు. పార్లమెంట్ లో మహిళాబిల్లుప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహిళా ప్రజాప్రతినిధులు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పార్లమెంట్ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించడంతో పాటు పలువురు ప్రముఖులతో భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా.. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ నివాసానికి వెళ్లారు. ఏపీకి సంబంధించిన పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి అల్పాహార విందులో పాల్గొన్నారు. అలాగే ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో కూడా ఆమె భేటీ అయ్యారు. నేతలంతా పలు అంశాల గురించి చర్చించుకున్నారు. ఆ తర్వాత పార్లమెంట్ లో లోకసభ స్పీకర్ ఓం బిర్లాను కూడా మహిళా ప్రజాప్రతినిధుల బృందంకలిశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ మోహన్ నాయుడు, ఎంపీలు దగ్గుపాటి పురందరేశ్వరి, లావు కృష్ణదేవరాయలు, సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాస్ రెడ్డి తదితర ఎంపీలతో స్పీకర్‌తో భేటీ అయ్యారు. మహిళా బిల్లుతో పాటు పలు అంశాల గురించి చర్చించారు. అనంతరం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ను కూడా ఈ బృందం కలిశారు. పలువురు నాయకులతోకలిసి ఈ భేటీ సాగింది. ఉపరాష్ట్రపతి ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తూ.. ఎమ్మెల్యేలు, ఎంపీలతో ముచ్చటించారు. మహిళా బిల్లు అమలైతే.. దేశంలో ఇది ఒక శుభపరిణామంగా నిలిచిపోతుందని..ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు..



## సిఐటియు రాష్ట్ర 17వ మహాసభకు హాజరైన అంగన్వాడీల జిల్లా నాయకురాలు శ్రీదేవి



**మడకశిర,ఏప్రిల్ 17,మనంన్యూస్:** నంద్యాలలో శుక్రవారం జరిగిన సిఐటియు 17వ మహాసభకు అంగన్వాడీల యూనియన్ శ్రీ సత్య సాయి జిల్లా నాయకురాలు కదిరేపల్లి శ్రీదేవితో పాటు జిల్లాకు చెందిన సిఐటియూ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో తలపెట్టిన భారీ ర్యాలీలో వారు ఎర్ర జెండా చేతపట్టుకుని మండుతున్న ఎండలను కూడా వారు ఈ మాత్రం లెక్కచేయకుండా ర్యాలీలోపాల్గొన్నారు.అనంతరం జరిగిన సిఐటియు 17వ మహాసభలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ నంద్యాలలో శుక్రవారం నిర్వహించిన మహా సభలో అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం మరో పోరాటానికి సన్నద్ధంకావాలనిసిఐటియుపెద్దలుపిలుపు నివ్వడం మంచి శుభపరిణా మమన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా నుంచి అధిక సంఖ్యలో సిఐటియు,నాయకులు పాల్గొనడం విశేషం.



# మహిళా భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట



**రాయదుర్గం ఏప్రిల్ 17 మనం న్యూస్ :** రాష్ట్రంలోమహిళలు,బాలికల భద్రతపై చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహిళలు, బాలికల భద్రత పై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు, భద్రతకు పెద్దపీట వేస్తోందన్నారు. వారిపై ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలకు ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన చేసిందన్నారు. తమ వద్ద ఉన్న ఫోన్లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుని ఏ సమయంలోనైనా పోలీసులను సంప్రదించవచ్చన్నారు. ఆకతాయిల బెదిరింపులు, దౌర్జన్యాలకు భయపడకుండా ఎలాంటి సమస్య అయినా పోలీసులతో చర్చించవచ్చున్నారు. వారిని జాగృత పరిచేందుకే ప్రభుత్వం అవగాహన కార్యక్రమాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోందన్నారు. అన్యాయాలను, దౌర్జన్యాలనుఎదిరించి గట్టిగా నిలబడి పోరాడే అనితమ్మను హోం శాఖ మంత్రిగా సీఎం. నియమించారన్నారు. ఆమె రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో పర్యటిస్తూ మహిళలను బాలికలను చైతన్య పరుస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు అప్రమత్తతతో ఉండాలని, ఏదైనా అనుకోని సంఘటన ఎదురైతే ధైర్యంగా పోరాడాలన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మహిళల్లో సామాజిక మార్పు, ఆత్మ విశ్వాసాన్ని తప్పక పెంచుతాయన్నారు. మహిళల రక్షణకు తీసుకునే చర్యలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగానిలుస్తాయన్నారు.ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు కూడా తోడ్పాటు అందించాలనీ కోరారు. సమాజం మొత్తం కలిసి పనిచేసినప్పుడే పూర్తి స్థాయి భద్రత సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు మహిళలు, బాలికల సంక్షేమానికి మరింత దోహదపడతాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బండి భారతి, కురుబప్రశాంతి,సంపత్‌కుమారి,బీజేపీ నాయకురాలు వసుంధర దేవి తదితరులు పాల్గొన్నారు.



## పరిటాల రవి లాంటి నాయకున్ని ఎప్పటికీ మరువలేము.. మాజీ ఎంపీ, సినీ నటి జయప్రద



**అనంతపురం ఏప్రిల్ 17 మనం న్యూస్ ప్రతినిధి :** పరిటాల రవి లాంటి నాయకున్ని తాము ఎప్పటికీ మరువలేమని సినీనటి, మాజీ ఎంపీ జయప్రద అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ఎయిర్ పోర్ట్‌లో ఎమ్మెల్యే పరిటాల సునీత, జయప్రద కలిశారు. ఇద్దరు ఎంతో ఆప్యాయంగా పరస్పరం పలుకరించు కున్నారు. పలు అంశాలపై ముచ్చటించారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో పరిటాల రవీంద్ర ఆయన నియోజకవర్గం అభివృద్ధికి నిధులు తీసుకున్న విషయాన్ని జయప్రద గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తిరుమల దేవర దేవస్థానం నిర్మాణానికి కూడా తాను నిధులు ఇచ్చానన్నారు. ఆ ప్రాంత అభివృద్ధి గురించి రవి ఎంతో తపించేవారని ఈ సందర్భంగా జయప్రద గుర్తు చేసుకున్నారు. అంతే కాక ఆయన మహిళలను అమితంగా గౌరవించేవారన్నారు. ఆ రోజుల్ని

- ఢిల్లీ ఎయిర్పోర్ట్ లో ఎమ్మెల్యే పరిటాల సునీతను ఆప్యాయంగా పలుకరించిన జయప్రద
- జయప్రద ఎంపీగా ఉన్నప్పుడు మా ప్రాంతానికి నిధులు ఇచ్చారన్న సునీత
- మీ ప్రాంతంలో ఏ కార్యక్రమం జరిగినా ఆహ్వానిస్తే వస్తానన్న జయప్రద

తాను ఎప్పటికీ మరువలేమన్నారు. రాజకీయాల్లో ఒక ధైర్యవంతునిగా, ముక్కుసూటిగా ఉండే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో రవి ఒకరని అన్నారు. మీ ప్రాంతంలో ఏ కార్యక్రమం జరిగినా.. తనను ఆహ్వానిస్తే కచ్చితంగా తాను వస్తానని జయప్రద చెప్పారు.పరిటాల కుటుంబంతో తనకున్న అనుబంధం చాలా ప్రత్యేకమని అన్నారు.

# క్రమశిక్షణ కలిగిన విద్యను అందించడమే మా లక్ష్యం

ఘనంగా జరిగిన యూకేజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 17 మనంన్యూస్ :** ప్రాథమిక విద్య నుంచి మెరుగైన విద్యతో పాటు క్రమశిక్షణ కలిగిన విద్యను అందించడమే మా లక్ష్యం అని కరస్పాండెంట్ మల్లికర్జున పేర్కొన్నారు. పట్టణములోని యశోద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో యూకేజీ గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నవయసు లోనే పిల్లలలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ నేర్పించడం మా ప్రధాన లక్ష్యము అని తెలిపారు. ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తులో బలమైన పునాది వేస్తుందని తెలిపారు. చిన్నారులు గ్రాడ్యుయేషన్ డే లో గౌడ్లు క్యాపులు ధరించి ఎంతో ముద్దుగా కనిపించడం జరిగిందన్నారు.అనంతరంకరస్పాండెంట్ విద్యార్థులకు సర్టిఫికెట్లను, మెడల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనూప్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఝాన్సీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనంత జెడ్పీ సీఈఓగా విజయలక్ష్మి



**అనంతపురం. ఏప్రిల్ 17 మనం న్యూస్ ప్రతినిధి :** ఉమ్మడి అనంతపురంజిల్లా పరిషత్ సీఈఓగా విజయలక్ష్మి నియమితుల య్యారు. ప్రస్తుతం గుంతకల్లు డీడీఓగా పనిచేస్తున్న విజయలక్ష్మిని జెడ్పీ రెగ్యులర్ సీఈఓగా నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా జడ్పీ సీఈఓగా విజయలక్ష్మి వస్తారన్న ఊహాగానాలు కొనసాగాయి. వాటిని నిజం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను శుక్రవారం జారీ చేసింది.ఒకటి, రెండు రోజుల్లో ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా విజయలక్ష్మి గతంలో డ్వామా ఏపీడీగా పని చేస్తూ, ఐసీడీఎస్ ఇంచార్జ్ పీడీగా పని చేసిన విషయం విధితమే. ఇదిలా ఉండగా జిల్లా పరిషత్ కార్యాలయంలో పాలన అస్తవ్యస్థంగా మారిందని,అనేక అవినీతి అక్రమాలు, అవకతవకలు జరిగాయన్న ఆరోపణలున్నాయి.. జెడ్పీ నిధులను కొల్లగొట్టి, దోపిడీ చేశారన్న విమర్శలున్నాయి. కొందరు అధికారులు బాధ్యత లేకుండా వ్యవహరించడంతో పాలన పట్టుతప్పిందన్న విమర్శలు వచ్చాయి..ఈ నేపథ్యంలో నూతన సీఈఓగా నియమితులైన విజయలక్ష్మికి జెడ్పీ వ్యవహారాలు సవాల్ గా మారాయి.వాటన్నింటినీ కొత్త సీఈఓ విజయలక్ష్మి కంట్రోల్ చేయాల్సి ఉంది.

## గొంగటిపల్లిలో చౌకధరల దుకాణం తనిఖీ

లబ్ధిదారులతో ఆర్డీఓ చర్చ



**లేపాక్షి, ఏప్రిల్ 17 మనంన్యూస్ :** లేపాక్షి మండలం గొంగటిపల్లి గ్రామంలోని చౌకధరల దుకాణాన్ని శుక్రవారం పెనుగొండ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ), ఆనంద్ కుమార్ తహసీల్దార్ సౌజన్య లక్ష్మి కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రేషన్ కార్డుదారులతో మాట్లాడిన అధికారులు బియ్యం సహా నిత్యావసర సరుకులు సక్రమంగా అందుతున్నాయా, వాటి నాణ్యత ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. పంపిణీ విధానంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని కార్డుదారులను ప్రశ్నించారు.అలాగే 'దీపం' పథకం కింద గ్యాస్ కనెక్షన్లు పొందిన లబ్ధిదారులతో ప్రత్యేకంగా మాట్లాడి, గ్యాస్ సిలిండర్ల సరఫరా సకాలంలో జరుగుతుందో లేదో, సబ్సిడీ నేరుగా జమ అవుతుందా అనే వివరాలను తెలుసుకున్నారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, సరుకుల పంపిణీ మరియు సబ్సిడీ విషయంలో పారదర్శకత పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆర్డీఓ సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ బాలాజీ, హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది గొంగటిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.



## 19న మడకశిరలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

- మాజీ ఎమ్మెల్యే,సిఈసి సభ్యులు డాక్టర్ తిప్పేస్వామి



**మడకశిర,ఏప్రిల్ 17,మనంన్యూస్:** ఇదే నెల 19న ఆదివారం మడకశిర పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను ప్రారంభించనున్నట్లు స్థానిక మాజీ ఎమ్మెల్యే,వైసిపి సి ఇసి సభ్యులు డాక్టర్ ఎం.తిప్పేస్వామి తెలిపారు.మడకశిర పట్టణంలోని అమరాపురం రోడ్డు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పే స్వామివారి ప్రత్యేకకార్యాలయంను ప్రారంభించనున్నశీదున మడకశిర నియోజకవర్గంలోనివైసిపికుటుంబసభ్యులు,మాజీఎమ్మెల్యే తిప్పేస్వామి అభిమానులు ,శ్రేయోభిలాషులు అధికసంఖ్యలో పాల్గొని వైసిపి కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మడకశిర పట్టణశీ వైసిపి మాజీ అధ్యక్షుడు తలారి సతీష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17న ఆదివారం ఉదయం 9గంటలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి(వైసిపి)కార్యాలయంనుప్రారంభించనున్ననేపథ్యంలో నియోజక వర్గంలోని వైసిపిశ్రేణులు అధికసంఖ్యలో తరలిరావాల్సిందిగాఅయన కోరారు.

## ఘనంగా కెజీబివిలో క్రీడా సాంస్కృతిక వారోత్సవాలు



**బొమ్మనహాల్ ఏప్రిల్ 17 మనంన్యూస్** : మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ )నందు క్రీడా మరియు సాంస్కృతిక వారోత్సవాలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ఈ వారోత్సవాల్లో విద్యార్థినులు క్రీడలు, నృత్యాలు, పాటలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా మండల విద్యా అధికారి శ్రీ వీరన్న , మల్లికార్జున హాజరై విద్యార్థినుల ప్రతిభను అభినందిస్తూ, మరింత ముందుకు సాగాలని ప్రోత్సహించారు.క్లస్టర్ హెడ్ మాస్టర్ సుధాకర్ మార్గదర్శకత్వంలో పాఠశాల సిబ్బందిసమన్వయంతో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడినట్టు ఆపాఠశాల ఎస్ ఓ కమలమ్మ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూవిద్యార్థులలోఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సమగ్ర అభివృద్ధి పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీలలో ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, చెస్, క్యారమ్స్, త్రో బాల్ తదితర విభాగాల్లో విజేతలు మరియు రన్నర్ జట్లను సత్కరించారు. అలాగే 100 మీటర్ల పరుగుపందెం, లాంగ్ జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రోవంటిఅథ్లెటిక్స్‌విభాగాల్లో ప్రతిభకనబరిచిన విద్యార్థినులకు పతకాలు ప్రదానం చేసారు.మొత్తం అన్ని విభాగాల్లో విజేతలకు పతకాలు అందజేసి ప్రోత్సహించారు.పాఠశాలలోఆనందోత్సాహాలనునింపుతూ అందరినీ ఆకట్టుకున్నాయి.ఈకార్యక్రమం ఉపాధ్యాయినీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కోత లేకుండనే హార్ట్ వాల్వ్ మార్పిడి

■ రాయలసీమలో మొట్ట మొదటిది ■ ఓపెన్ సర్జరీ లేకుండా చికిత్స ■ 75 ఏళ్ల వ్యక్తి ఉపశమనం కలిగించిన కిమ్స్ వైద్యులు

**అనంతపురం, ఏప్రిల్ 17, మనంన్యూస్ :** ఎటువంటి కోత లేకుండా 75 ఏళ్ల వ్యక్తికి విజయవంతంగా గుండె వాల్వ్ మార్పిడి చేసి నూతన జీవితాన్ని అందించారు కిమ్స్ సవీర వైద్యులు. ఇందుకు సంబంధించిన వివరాలను సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. మూడే సందీప్ వెల్లడించారు. అనంతపురం జిల్లాకు చెందిన ఓ 75 ఏళ్ల వ్యక్తి తీవ్రమైన ఆయాసం, గుండెలో నొప్పి వంటి లక్షణాలతో కిమ్స్ సవీర ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ అతన్ని పరీక్షించిన తర్వాత రోగికి హార్ట్‌లో ఉన్న ప్రధాన వాల్వ్ చాలా కఠినంగా (బిగుసుకుపోయి) ఉండటం వల్ల రక్తం సరిగా వెళ్లలేకపోయింది. అంతేకాకుండా, రక్తనాళం (ఆయార్టా) కొంచెం వంకరగా ఉండటం, లోపల కాల్షియం పేరుకుపోయింది. ఇటువంటి రోగులకు సాంప్రాదాయ పద్దతితో చికిత్స చేయడం చాలా కఠినమైనది అంతేకాకుండా వయసు రీత్య కోలుకోవడం చాలా ఇబ్బంది అయ్యే పరిస్థితులు కనిపించాయి. దీంతో



మేము ఈ శస్త్రచికిత్సలో ప్రత్యేకంగా మెరిళ్ మైవాల్ సిస్టమ్‌ను ఉపయోగించి రోగికి ఎటువంటి కోత లేకుండా విజయంవతంగా చికిత్స అందించడం విశేషం. ఈ ఆధునిక వాల్వ్ ప్లాట్‌ఫామ్‌తో రాయలసీమలో ఇదే తొలి టీఏవీఆర్ ప్రక్రియగా గుర్తింపు పొందింది. టీఏవిఆర్ అనేది ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా చేసే మినిమల్లి ఇన్వేసివ్ విధానం. సాధారణంగా కాలు వద్ద ఉన్న ఫెమోరల్ ఆర్టరీ ద్వారా కాథెటర్‌ను ప్రవేశపెట్టి, దెబ్బతిన్న ఆయార్టిక్ వాల్వ్ స్థానంలో కొత్త వాల్వ్‌ను అమర్చుతారు. ఈ విధానంతో నొప్పి తక్కువగా ఉండటం, రక్తస్రావం తగ్గడం, ఆసుపత్రిలో ఉండే రోజులు తగ్గడం, త్వరగా కోలుకోవడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. ముఖ్యంగా వృద్ధులకు, అధిక రిస్క్ ఉన్న రోగులకు ఇది ఎంతో ఉపయోగకరం. ఈ చికిత్సలో కార్డియాక్ అనస్తీషియా నిపుణులు డా. అవనీష్, డా. రవి శంకర్, ఇమేజింగ్ నిపుణులు, క్యాథ్ ల్యాబ్ బృందం కీలక పాత్ర పోషించారు. శస్త్రచికిత్స అనంతరం అమర్చిన వాల్వ్ సరిగా పనిచేస్తోంది. రోగిని 48 నుంచి 72 గంటల్లోనే డిశ్చార్జ్ చేయడం జరిగింది. సాధారణంగా ఆయార్టిక్ వాల్వ్ మార్పిడి కోసం ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సి వస్తుంది. ఇది ఎక్కువ ప్రమాదంతో పాటు, ఒక రోజు పాటు ఐసియు సహాయంతో పాటు పలు రోజుల ఆసుపత్రి చికిత్స అవసరం అవుతుంది. కానీ టీఏవిఆర్ / టీఏవీఐ విధానంలో కోత లేకుండా, కుట్టు లేకుండా శస్త్రచికిత్స చేసి, కేవలం 4872 గంటల్లోనే రోగిని ఇంటికి పంపించవచ్చు. ఈ విజయంతో, కిమ్స్ సవీరా హాస్పిటల్ అత్యాధునిక హార్ట్ చికిత్సలను టైర్ -2 నగరాల్లో కూడా అందిస్తున్నట్లు మరోసారి నిరూపించిందని డాక్టర్ మూడే సందీప్ తెలిపారు.

# మాకు న్యాయం చేయండి : బాధితుల వేడుకోలు

**ముదిగుబ్బ ఏప్రిల్ 17 మనం న్యూస్:** మాకు న్యాయం చేయాలని ముదిగుబ్బ మండలంలోని ఇందుకూరు గ్రామానికి చెందిన బాధిత మహిళలు విజ్ఞప్తి చేస్తున్నారు. బాధితులు సుహాసిని, శారద, అరుణ, లక్ష్మి నారాయణమ్మ లు మాట్లాడుతూ గ్రామంలో తమ హక్కు అనుభవంలో ఉన్న రస్తా భూమిలో కొందరు కబ్జా చేసి అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నారని వాపోయారు. ఈ విషయమై మూడు వారాల కిందట ముదిగుబ్బ పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. అయితే పోలీసులు తమకు న్యాయం చేయకపోగా అక్రమంగా గోడ నిర్మిస్తున్న వారికే వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై పలుమార్లు ముదిగుబ్బ సీఐ శివరాముడు దృష్టికి తీసుకు



వెళ్లినప్పటికీ మహిళలు అని చూడకుండా మర్యాద లేకుండా మాట్లాడుతూ, బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. మాకు పోలీస్ స్టేషన్లో న్యాయం జరగకపోవడంతోన్యాయస్థానాన్ని ఆశ్రయించమన్నారు. మా భూమి కోర్టు వివాదంలో ఉన్నప్పటికీ ఇదే గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేసి అక్రమంగా ప్రహరీ గోడ కడుతున్నారని ఆవేదన చెందారు. ఈ భూమి కోర్టు వివాదంలో ఉందని, సదరు కోర్టు తీర్పు వచ్చేదాకా ఆగమన్నా వారు వినడం లేదన్నారు. ఇదే విషయమై సీఐ దృష్టికి తీసుకువెళ్లినా వారికే అనుకూలంగా మాట్లాడుతూ తమకు ఇష్టానుసారంగా తిడుతున్నారని ఆరోపించారు. సివిల్ వివాదంలో వున్న సదరు భూమిలో అక్రమంగా ప్రవేశించి కట్టడాలు కడుతున్నారని వారు ఆరోపించారు. వివాదంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ సివిల్ వివాదాల్లో తలదూరుస్తూ తమకు అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. మేము న్యాయం కోసం జిల్లా ఎస్పీ దృష్టికి కూడా తీసుకెళ్తామని వారు స్పష్టం చేశారు. ఇప్పటికైనా కోర్టు వివాదంలో ఉన్న భూమి సంరక్షించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# జర్నలిస్టులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి



**అనంతపురం ఏప్రిల్ 17 మనం న్యూస్ ప్రతినిధి :** వర్కింగ్ జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడితో ఉండడం వల్ల ఆరోగ్యం పట్ల అజాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని ఇది చాలా ప్రమాదకరమని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు.జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ, డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి, సమాచార శాఖ ఏడి బాలకొండయ్య, సీనియర్ జర్నలిస్టులు ఆజాద్, మారుతి, షేక్ బికారి, కుళాయి స్వామి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉండాలన్న ఉద్దేశంతో వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తున్నా మన్నారు. కనుకనే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.వర్కింగ్ జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇటీవల మరణించిన ఆంధ్రజ్యోతి రవికుమార్, సీనియర్ జర్నలిస్ట్ కాలువ రమణల కుటుంబాలను జిల్లా కలెక్టర్ వెంటనే ఆదుకోవాలని కోరారు. వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం,ఇంటి పట్టా, ఇల్లు, ఆర్థిక సహకారం అందించాలని మచ్చా రామలింగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఇందుపై జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి రవికుమార్,కాలువ రమణల కుటుంబాలకు జిల్లా యంత్రాంగం తరఫున కావాల్సిన సహకారం అందించడం జరుగుతుందన్నారు. వారి కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తాము జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను జిల్లా యంత్రాంగం పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. జర్నలిస్టులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఇటువంటి కార్యక్రమాలు జర్నలిస్టులకు నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డిని జిల్లా కలెక్టర్ ఆనంద్ అభినందించారు.రవికాంత్ రమణ మాట్లాడుతూ జర్నలిస్టులకు తమ సంస్థ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామన్నారు. వచ్చే వారం కంటి ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులందరూ ఉపయోగించు కోవాలన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్, రవికాంత్ రమణలను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ వారు ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. కాగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ చేతులమీదుగా జర్నలిస్టు కుటుంబాలకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ జరిగింది. అనంతరంజిల్లా కలెక్టర్ జర్నలిస్టులను అభినందించారు.

■ మరణించిన జర్నలిస్టులు కాలువ రమణ, ఆంధ్రజ్యోతి రవికుమార్ కుటుంబాలకు సహాయం చేస్తాం

■ వర్కింగ్ జర్నలిస్టులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



# పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వండి



నార్పల ఏప్రిల్ 17 మనంన్యూస్ : మండల కేంద్రంలో సొంతిల్లు లేక బాడుగ ఇళ్లల్లో నివాసం ఉన్నవారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ మండలనాయకులు తహసిల్దార్ శ్రీధర్‌మూర్తికి శుక్రవారం రోజు వినతి పత్రాన్ని అందించారు. సర్వే నెంబర్ 94లో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తొందరలోనే సమస్యను పరిష్కరిస్తానని తాసిల్దార్ శ్రీధర్ మూర్తి సిపిఐ నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్ద పెద్దయ్య, రైతు సంఘం నాయకురాలు లలితమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సూర్యనారాయణ, సంజీవ రాయుడు పాల్గొన్నారు.

## పట్టుకెళ్దాం అనుకున్నాడు... పట్టుకున్నారు..!

దొంగకు దేహశుద్ధి చేసిన స్థానికులు...



ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 17,మనంన్యూస్: ద్విచక్ర వాహనాలు దొంగలించి పట్టుకెళ్దామని రాత్రి సమయంలో సంచరిస్తున్న సమయంలో శునకాల అరుపులకు స్థానికులు నిద్రలేచి వాహన దొంగతనాలకు వచ్చిన దొంగను పట్టేశారు. దేహశుద్ధి చేసి అనంతరం పోలీసులకు అప్పజెప్పారు. వివరాల్లోకెళ్తే...పట్టణంలోని సాయి నగర్‌లో శుక్రవారం తెల్లవారుజామున ఓ యువకుడు వీధిలో సంచరిస్తూ చిన్నారుల సైకిల్ దొంగలించాడు.అదే సైకిల్లో ఆ వీధిఅంతా సంచరిస్తూ పీర్ల జావిద్ వద్ద ఒక ఇంటి ముందు ఉన్న ద్విచక్రవాహనంపై కన్ను వేశాడు. మెల్లగా చుట్టుపక్కల మొత్తం గమనించి టీవీఎస్ పక్కన కూర్చొని మెల్లగా ఆ బండిని దొంగతనం చేసుకొని వెళ్ళాడు. తదుపరి వీధి కుక్కలు ఎక్కువగా మొరగడంతో కుటుంబ సభ్యులు అప్రమత్తమై, విని వెంటనే ఆ దొంగను పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. అనంతరం స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## లాయర్ చంద్రశేఖర్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్



కూడేరు ఏప్రిల్ 17 మనంన్యూస్ : సత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం కొండపల్లి గ్రామంలో 135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో శాంతి యుత ఊరేగింపు జరుగుతుంటే అది జీర్ణించుకోలేని లాయర్ చంద్రశేఖర్ రెడ్డి ఆయనతోపాటు మరి కొంత మంది అంబేద్కర్ ఊరేగింపు జరుగుతున్న సమయంలో అడ్డుకోవడం జరిగిందనీ ఆ సమయంలో అక్కడే బందోబస్తు నిర్వహిస్తున్న సిఐ ఎస్ఐ లు తమ సిబ్బందితో ర్యాలీ నీ అడ్డుకోబోతున్న లాయర్ చంద్రశేఖర్ రెడ్డి ఆయనతోపాటు ఉన్నవారిని నివారించడానికి వెళ్లడం జరిగిందని ఆ సమయంలో లాయర్ చంద్రశేఖర్ రెడ్డి అతనితో పాటు ఉన్నవారు పోలీసులపై తిరుగుబాటు చేసి హోం గార్డుపైదాడిచేయడం పోలీసులను దుర్భాషలాడడం జరిగిందని లాయర్ చంద్రశేఖర్ రెడ్డి అతనితో పాటు ఉన్న వారి పైన కేసులు కట్టి అరెస్టు చేస్తా రనే భయంతో వీటన్నింటినీ కప్పిపుచ్చుకునేందుకు లాయర్ చంద్రశేఖర్ రెడ్డి పోలీసులే నా పైన దాడి చేశారని నా దగ్గర ఉన్న డబ్బు తీసుకోవడం జరి గింది అని ఇలాంటి పక్కదారి పట్టించే మాటలతో తోటి లాయర్లకు కూడ కట్టకథలు చెప్పి వారితో ర్యాలీ చేయించడం జరిగిందని లాయర్ చంద్రశేఖర్ రెడ్డి అక్కడ విధులలో ఉన్న పోలీసులపైనే దాడి చేసి పోలీసులు పైనే అబండాలు వేయడం తోటి లాయర్లకు నిజాలు దాచి లాయర్లును కూడ తప్పుదోవ పట్టించడం సరైంది కాదని తక్షణమే లాయర్ చంద్రశేఖర్ రెడ్డినీ అరెస్ట్ చేసి ఎస్సీ ఎస్టీ కేసు తోపాటు అత్యాయత్నం కేసులు పోలీసులపై దురుసుగ ప్రవర్తించడం పోలీసులపై చేయి చేసుకోవడంతదితర కేసులనునమోదు చేసి కఠినంగ శిక్షించాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్ చేశారు.ఆయనతో పాటు ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 650-2లో అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాలి

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు





ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 17 మనం న్యూస్ : ధర్మవరం పట్టణంలో 650-2 సర్వే నంబర్ లో ప్రభుత్వం ప్లంబర్స్ కార్మికులకు కేటాయించిన రెండు ఎకరాల భూమిని కొంతమంది అన్యాక్రాంతం చేసి అక్కడ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పేదల పేర్లు చెప్పుకొని ప్లంబర్స్ యూనియన్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుమ్మక్కై ఆ ప్రభుత్వ భూమిని నిజమైన అర్హులైన ప్లంబర్లకు అందకుండా తమ బినామీ పేర్లతో అంతా నొక్కేశారు. వీరికి అప్పటి తాసిల్దార్ రమేష్ అవినీతి అక్రమార్కులకు పూర్తిగా సహకరించారు. 1996 లో ప్లంబర్స్ అంత ఒక యూనియన్ గా ఏర్పాటు చేసుకుని పట్టాల కోసం ప్రభుత్వానికి విన్నవించుకోగా కార్మికులకు పట్టాలని మంజూరు చేసింది. అయితే ఆ భూమి మాది అని పట్టణానికి చెందిన కొంత మంది వ్యక్తులు కోర్టును ఆశ్రయించడంతో అప్పటి నుండి ఆ భూమి పెండింగ్లో పడుతూ వచ్చింది. ప్లంబర్స్ యూనియన్ ముసుగులో అప్పటి అధికార పార్టీని అడ్డుపెట్టుకొని భూమి యజమానులను బెదిరించి మరోవైపు అసలైన ప్లంబర్స్ కార్మికులను కూడా తొక్కిపెట్టేసి యూనియన్ పేరు చెప్పుకొని ముగ్గురు వ్యక్తులు దాదాపు 30 నుంచి 35 పట్టాల వరకు దోచేశారు. 2025 సంవత్సరంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన ఫలితంగా అక్కడ నకిలీ పట్టాలు ఎవరైతే చేసుకున్నారో వారి పట్టాలను వెంటనేరద్దుచేయాలని కలెక్టర్ ధర్మవరం ఆర్డీవోకి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. పట్టాలు రద్దు చేసిన తర్వాత కూడా ఆ భూమిలో అక్రమార్కులు ఇంకా భవనాలు నిర్మిస్తూనే ఉన్నారు. కావున ఆ నిర్మాణాలు వెంటనే తొలగించి అర్హులైన కార్మికులకి పట్టాలు ఇప్పించి న్యాయం చేయాలని భారతకమ్యూనిస్టుపార్టీసిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవోని, మున్సిపల్ కమీషనర్‌ని కలిసి వినతి పత్రం ఇవ్వడంజరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, నాయకులు ఎర్రం శెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, ప్లంబర్స్ కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు, గోవిందరాజు, అన్నంలక్ష్మీనారాయణ, రామసుబ్బయ్య, రామకృష్ణ, మసూద్, సురేంద్ర, ఓబులేసు, మహిళా సమాఖ్య లీడర్ లింగమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## రఘు మేధ్ది స్కూల్ ప్రచార బ్యానర్లు తొలగింపు





ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 17 మనంన్యూస్ : రఘు మేధ్ది స్కూల్ ప్రచార బ్యానర్లు తొలగింపు ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రఘు మేధ్ది స్కూల్ వారు విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే అనధికారి కంగా ఏర్పాటు చేసిన ప్రచార బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించడంలో పి ఎస్ యు విద్యార్థి సంఘం పోరాటం ఫలించిందని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా నిరసనలు నిర్వహించి, మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేసి అనుమ తులు లేకుండా బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించే ప్రచారం చేయడం వంటి అంశాలను వివరించడం జరిగింది.దీని పై స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య వెంటనే చర్యలు తీసుకొని,తమ సిబ్బందితో పట్టణంలోని ప్రచార బ్యానర్లను తొలగింపజేశారు. ఈ సందర్భంగా పి ఎస్ యు విద్యార్థి సంఘం తరఫున మున్సిపల్ కమిషనర్ కి మరియు వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. తల్లిదండ్రులకు విజ్ఞప్తి ఇలాంటి మోసపూరిత ప్రచారాలకు లోనుకాకుండా జాగ్రత్తగా ఉండండి రఘు మేధ్ది స్కూల్ పై తగిన చర్యలు తీసుకునేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ధర్మవరంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు

- గుడిపాటి సురేష్ చౌదరి ఆధ్వర్యంలో బృహత్తర కార్యక్రమం

ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 17 మనం న్యూస్: ధర్మవరం పట్టణంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ప్రముఖ సామాజిక సేవకులు గుడిపాటి సురేష్ చౌదరి ఆధ్వర్యంలో ఈనెల 19న గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్, కాలేజీ సర్కిల్ ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 9:00 గం॥ నుండి మధ్యాహ్నం 2:00 గం॥ వరకు ఉంటుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్యాన్సర్ మహమ్మారిని ప్రాథమిక దశలోనే గుర్తించి ధర్మవరం ప్రజల ప్రాణాలను కాపాడాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ప్రముఖ 'కిమ్స్-సవేరా' క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వారి సహకారంతో ఈ శిబిరం జరగనుందని తెలిపారు.వేల రూపాయలు ఖర్చయ్యే కార్పొరేట్ స్థాయి వైద్య పరీక్షలను, అత్యాధునిక టెక్నాలజీ కలిగిన మొబైల్ మ్యామోగ్రఫీ బస్సు మరియు నిపుణులైన వైద్య బృందం ద్వారా నేరుగా ప్రజల ముంగిటకే ఉచితంగా తీసుకువస్తున్నారు. 'ఆరోగ్య ధర్మవరం – ఆనంద ధర్మవరం' కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రాణదాత కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా చేసే ప్రధాన పరీక్షలు స్త్రీలకు: పాప్ స్మియర్, బ్రెస్ట్ మ్యామోగ్రఫీ (క్యాన్సర్ గుర్తింపు). పురుషులకు: పీ.ఎస్.ఏ (ప్రోస్టేట్ యాంటిజెన్). అందరికీ:ఛాతీ ఎక్స్-రే, అల్ట్రాసౌండ్ (కడుపు స్కానింగ్), సీ.బీ.పి పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. పట్టణ ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# వార్షిక రుణ, జీవనోపాధులపై శిక్షణ



కనేకల్ ఏప్రిల్ 17 మనం న్యూస్ : మండలంలోని వెలుగు (డిఆర్‌డిఏ )కార్యాలయంలో వివోఏలు మరియు గ్రామ సంఘం అధ్యక్షులకు వార్షిక రుణ జీవనోపాదుల ప్రణాళిక అంశంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మేరకు రాబోయే సంవత్సరానికి 2026-2027 సంవత్సరానికి సంబంధించి మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన రుణాలను కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ ఉన్నతి స్త్రీనిధి మరియు బ్యాంకుల ద్వారా రుణాలను పొంది సభ్యులు జీవనోపాదులు పెంచుకోవాలని ప్రతి మహిళను పారిశ్రామిక వేత్తగా తయారు చేయాలని గ్రామంలో ఉన్న జీవనోపాదుల కార్యక్రమాలను విస్తృతపరిచి ప్రతి గ్రామం నుండి 20 మందిని మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమం నకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా డిఆర్ డి ఏ సెర్ప్ నుండి హాజరైన స్పెషల్ అధికారి బళినేని శ్రీనివాసులు ఏపీఎం (హెచ్ ఆర్) ముఖ్య అతిథిగా హాజరై తెలిపారు.అలాగే మండలానికి ఇచ్చిన టార్గెట్ ను అతి త్వరలో సాధించాలని ఎక్కువ ఆలస్యం చేయకుండా ప్రతి సభ్యురాలికి లోన్ సౌకర్యం సమయానికి అందేలా చూడాలని హాజరైన సభ్యులను ఉద్దేశించి చెప్పారు. కనేకల్ మండల టార్గెట్ ను నిర్దేశించారు.రాబోయే ఆర్థిక సంవత్సరంలో ప్రతి సిసి ప్రతి గ్రామానికి అనుకున్న లక్ష్యం నెరవేరే దాకా పూర్తిస్థాయిలో పనిచేసే లక్ష్యం ఉండాలని చెప్పారు అంతే కాకుండా ప్రతి సంఘం కూడా లోన్ అవసరమైన నెలకు మాత్రమే ప్రణాళికను సిద్ధం చేసుకుని సభ్యులను ఒప్పించి ఎంసీపీ తయారు చేసుకోవాలని చెప్పారు,నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేయడానికి చక్కటి ప్రణాళికను రూపొందించాలని చెప్పారు.అనంతరం మండల సమాఖ్య ఏపిఎం ఆంజనేయులు మాట్లాడుతూ ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 30 తేదీ లోపు సంఘ సభ్యులందరికీ వార్షిక రుణ మరియు జీవనోపాదన ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షులు వివోఏలు వివో ఏలు పాల్గొన్నారు. సీసీలు గోవింద్, హొన్నూర్ స్వామి, ఎర్రిస్వామి తిప్పేస్వామి తిమ్మారెడ్డి చంద్రశేఖర్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు వెటర్నరీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# మహిళల భద్రత - అందరి బాధ్యత

■ హిందూపురం సీఐ జనార్ధన్ ■ మహిళలు, బాలికల హక్కులపై అవగాహనా ర్యాలీ

**చిలమత్తూరు, ఏప్రిల్ 17, మనంన్యూస్ :** మహిళలు, బాలికల భద్రతే తమ ప్రథమ కర్తవ్యమని చిలమత్తూరు పోలీసులు ప్రకటించారు. సీఐ జనార్దన్, ఎస్సై మునీర్ అహ్మద్ నేతృత్వంలో మండల కేంద్రంలో మహిళలు, బాలికల హక్కులపై అవగాహనా ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ముందుగా, సీడీపీఓ వరలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ తేజస్విని, వెలుగు కోఆర్డినేటర్ తది తరలతోకలిసి వెలుగు కార్యాలయంలో మహిళలు, బాలికల హక్కులపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ హింస, బాలికల అదృశ్యమవ్వడం , పోక్సో చట్టం, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం చిలమత్తూరు బస్ స్టాండ్ వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించి, మహిళలు, బాలికలతో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐమాట్లాడుతూజిల్లాఎస్పీ నేతృత్వంలో మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట వేశామన్నారు. చిన్నారుల సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. మహిళలు, బాలికలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ధైర్యంగా తెలియజేయాలన్నారు. ఎలాంటి వేధింపులైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్ఎమ్‌లు, పాఠశాల బాలికలు మహిళలు పాల్గొన్నారు.



# టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా 'భాష్యం' రామకృష్ణ ఎంపిక పట్ల హర్షం



**అనంతపురం ఏప్రిల్ 17 మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రముఖ విద్యావేత్త, భాష్యం విద్యా సంస్థల అధినేత 'భాష్యం రామకృష్ణ'ను టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. భాష్యంరామకృష్ణ టిడిపిరాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపిక పట్ల అనంతపురం భాష్యం విద్యాసంస్థల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. గు ంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి 'భాష్యం' రామకృష్ణ కు ఈ అవకాశం దక్కింది. భాష్యంరామకృష్ణ మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడుతున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో భాష్యం రామకృష్ణకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. టిడిపి జాతీయవర్కింగ్‌ప్రెసిడెంట్, మంత్రి నారాలోకేష్‌కు 'భాష్యం రామకృష్ణ' అత్యంత సన్నిహితుడుగా ఉం టున్నారు. గతంలో లోక్ సభ అభ్యర్థిగా భాష్యం రామకృష్ణ పేరు కూడా తెరపైకి వచ్చింది. భాష్యం విద్యా సంస్థల అధినేత 'భాష్యం రామకృష్ణ' టిడిపిలో అత్యంత కీలకమైన ఉపాధ్యక్షుడిగా ఎంపిక కావడం పట్ల అనంతపురం జిల్లాలోని భాష్యం విద్యా సంస్థల ప్రిన్సిపాల్ లు, ఇన్చార్జులు, ఉపాధ్యాయులు బోధన,బోధనేతరసిబ్బంది హర్షంవ్యక్తం చేశారు.



# గోపాల్ ప్రమోషన్ రద్దు చేయాలి

■ అడ్డదారిలో డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతి కల్పించారు ■ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం



**అనంతపురం ఏప్రిల్ 17 మనం న్యూస్ :** పంచాయతీ కార్యదర్శిగా ఉమ్మడి జిల్లాలో తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొని, డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతి పొంది ప్రస్తుతం గార్లదిన్నె ఇన్చార్జి ఎంపీడీవో గా ఉన్న గోపాల్ ప్రమోషన్ను వెంటనే రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీరాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం డిమాండ్ చేశారు. గోపాల్ ప్రమోషన్ ను రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గద్దెల నాగభూషణం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గోపాల్ పంచాయతి కార్యదర్శిగా అనంతపురం రూరల్, ఏ. నారాయణపురం, ఆకుతోటపల్లి, కొత్తచెరువు, పామిడిలో పని చేస్తున్నప్పుడు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడినట్లు నెగ్గ తేల్చిన అధికారులు ప్రమోషన్ కు సహకరించడం అనుమానాలకు తావిస్తోందని గద్దల నాగభూషణం సందేహం వ్యక్తం చేశాడు. కొత్తచెరువులో విచారణ జరుగుతుండగానే అధికారులు ప్రమోషన్ కల్పించడానికి గద్దల నాగభూషణం తప్పు పట్టారు. విచారణలు అన్నీ కూడా పెండింగ్లో ఉన్నప్పటికీ అధికారులు అడ్డదారిలో ప్రమోషన్ కల్పించడంపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని గద్దల నాగభూషణం తెలిపారు. అవినీతి ఆరోపణలు, తీవ్ర వివాదాలకు కేంద్రబిందువైన గోపాల్ పై ఎటువంటి విచారణలు లేవని అనంతపురం డిపిఓ కార్యాలయం క్లీన్ చిట్ ఇవ్వడం వెనుక రహస్యం ఏమిటని గద్దల నాగభూషణం ప్రశ్నించారు. డిపిఓ కార్యాలయ నిర్లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని గద్దెల నాగభూషణం ఈ సందర్భంగా స్పష్టం చేశాడు.

# శానిటేషన్ విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు



■ కమిషనర్ జశ్వంతరావు ■ పింక్ టాయిలెట్ల నిర్మాణ స్థలాల పరిశీలించిన కమిషనర్

**అనంతపురం ఏప్రిల్ 17 మనం న్యూస్ ప్రతినిధి :** పారిశుధ్య విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంత రావు హెచ్చరించారు. శుక్రవారం నగర కమిషనర్ సూర్య నగర్ సర్కిల్‌లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్ సెక్రటరీలు ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం క్షేత్రస్థాయి విధులకు ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అహుడా ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో నిర్మించనున్న పబ్లిక్ టాయిలెట్ల కోసం ప్రతిపాదించిన ప్రదేశాలను పరిశీలించారు. కే.ఎస్.ఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల రోడ్డు, పాతూరు పూల దుకాణం ప్రాంతాలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్ హుస్సేన్, డిప్యూటీ ఇంజనీర్లు సత్యనారాయణ, వెంకటసుబ్బయ్యలతో కలిసి కమిషనర్ పరిశీలించారు. పాతూరు పూలదుకాణం వద్ద వ్యాపారంనిర్వహిస్తున్నతోపుడుబండ్ల వ్యాపారస్తులు తప్పనిసరిగా చెత్తబుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా చెత్తబుట్టల్లోనే వేయాలని సూచించారు. వ్యాపారం ముగిసిన తర్వాత ఆ చెత్తను సమీపంలోని డంపర్ బిన్‌లో వేయాలనిసూచించారు..ఈనిబంధనలు పాటించని వారిపై తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్ హుస్సేన్, డిప్యూటీఇంజనీర్లుసత్యనారాయణ,వెంకట సుబ్బయ్య, సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు, 17వ సచివాలయం శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.



# మహిళా రిజర్వేషన్ బిల్లు 2/3 మెజారిటీ సాధించడంలో మోడీ సర్కార్ విఫలం

■ ప్రతిపక్ష సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు ■ మాజీ ఎమ్మెల్యేకరికెర సుధాకర్



**మడకశిర,ఏప్రిల్ 17,మనంన్యూస్:** మహిళా రిజర్వేషన్ బిల్లు 2/3 మెజారిటీ సాధించడంలో మోడీ సర్కార్ పూర్తిగా విఫలమైందని మడకశిర మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో అయన మాట్లాడుతూ శుక్రవారం పార్లమెంట్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు విగిపోయిన విషయం తెల్సిందేన న్నారు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మొత్తం 489 ఓట్లు పోలు కగా అనుకుంకంగా 278 ఓట్లు రాగ, వ్యతిరేఖంగా 211 వచ్చాయన్నారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన,ఢీలిమిటెషన్,మహిళా రిజర్వేషన్ బిల్లు 2/3మెజార్టీ సాధిం చడంలో మోడీజీ సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులందరికి మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కుటిల రాజకీయం ఓడిపోయిందని, మహిళా బిల్లులు నెపంతో ఆడవాళ్లను మోసం చేసి గెలిచే ఆట గెలుపు తప్పిందన్నారు. రాష్ట్రాల ఆదాయంతో పాటు రాజకీయంగా గండి కొట్టాలన్న దుర్నీతి చతికల పడిందన్నారు. శికండిని అడ్డం పెట్టుకొని అర్జునుడు కృష్ణుని సారథ్యంలో గాంగేయున్ని గెలవాలన్న ఆలోచన బెడిసి కొట్టిదన్నారు. మొదట డీలిమిటేషన్ బిల్లు పెట్టి అది వీగిపోయిన తరువాత మహిళా బిల్లు ఓటింగుకు పెట్టివుంటే ఏకగ్రీవం అయ్యి వుండేదని, అదే దీనిలోని ఆంతర్యం ఆ రెండు బిల్లులు ఎందుకు ప్రవేశ పెట్టలేదని అయన ప్రశ్నించారు. 20 గంటల తరువాత వాటిని వెనక్కు తీసుకోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని పార్లమెంట్ ను శాసన వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనన్నారు. ఎన్నికల్లో ప్రతి ఫలం పొందడానికే దీని మతలబునన్నారు. ఏది ఏమైనను ఈ విషయంలో మోడీ పప్పులు ఉడకలేదని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ తెలిపారు.

# అజాగ్రత్త ఒకరి శాపం.. భర్త కఠినత్వం భార్యకు నరకం

కళ్యాణదుర్గంలో దయనీయ సంఘటన

**అనంతపురం ఏప్రిల్ 17 మనం న్యూస్ ప్రతినిధి:** బంగారం పోయిందని ఇది తన భార్య అజాగ్రత్తతోనే జరిగిందన్న కోపంతో కట్టుకున్న భార్యను ఇంటినుండి గేంటేసాడు ఓ ప్రబుద్ధుడు. దీనితో ఆమె తన ఇంటి బయట కూర్చోని విలపిస్తోంది. ఈ సంఘటన అందరి హృదయాలను కలచివేస్తోంది. ఒక్క చిన్న పొరపాటు.. ఆ పై విధి ఆడిన వింత నాటకం ఒక మహిళ జీవితాన్ని తలకిందులు చేసింది. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన కరిష్మా కథ వింటే ఎవరికైనా కన్నీళ్లు ఆగవు. కరిష్మా తన తల్లితో కలిసి శుభకార్యానికి వెళ్తుండగా, ప్రయాణంలో 15 తులాల బంగారు ఆభరణాలు ఉన్న పెట్టె పోయింది. ఓదార్చాల్సిన భర్త పోయిన బంగారం తిరిగి తెస్తేనే ఇంట్లోకి రానిస్తానని కఠినమైన షరతు పెట్టాడు. పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా పోగొట్టుకున్న 15 తులాలబంగారానికి బిల్లులు లేవని కేవలం మూడు తులాలకే కేసు నమోదు చేస్తామని పోలీసులు చెప్పారు. ఈవిషయంఆమెనుమరింత కృంగదీసింది. అటు భర్త గెంటేశాడు, ఇటు కన్నవారు కూడా అండగా నిలబడలేదు. దీనితో కరిష్మా తన బిడ్డఅయిన పసికందుతో ఇంటి ముంగిట రోడ్డులో కూర్చోని తనకు న్యాయం చేయాలని పోరాటం చేస్తోంది. తన మూడు నెలల చిన్నారితో ఎండలో భర్త ఇంటి ముందే భైఠాయించింది. కరిష్మా దీనస్థితి చూసిన స్థానికులు అయ్యో పాపమంటూ సానుభూతినితెలుపుతున్నారు. బంగారం పోయిందని కట్టుకున్న భార్యను ఇంటి నుండి గెంటి వేయడం అన్యాయమని అంటున్నారు. భార్య అంటే కేవలం నగలు తెచ్చే యంత్రమా? ఒక మహిళకు కష్టం వస్తే అండగా ఉండాల్సిన కుటు ంబమే ఆమెనురోడ్డుపై పడేయడం ఎంతవరకు సమంజసమని అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బంగారు పోతే మళ్ళీ సంపాదించుకోవచ్చు.. కానీ మనిషిని, మమకారాన్ని కోల్పోతే తిరిగి రావని అంటున్నారు.

